# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 267 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | బుధవారం | నవంబర్ 6-11-2024 | వెల : .రూ. 5.00




## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

విజన్ 2025 పేరుతో మాస్టర్ ప్లాన్ రూపకల్పన

మంత్రిపొంగులేటి కీలక ప్రకటన

హైదరాబాద్,
మౌలిక వసతుల అభివృద్ధితో పాటు, ఆధునిక టెక్నాలజీని కూడా జోడించి వరంగల్ నగరాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ᆨ -మిగతా 2 లో

## సమగ్ర కుటుంబ సర్వేకు
# సర్వం సిద్ధం



- రాష్ట్రంలో మరోమారు సమగ్రసర్వే
- నేటి నుంచే వివరాల సేకరణకు రంగం సిద్ధం
- ఆస్తులు అప్పులు మొదలు కుటుంబ వివరాల సేకరణ
- వివరాలన్నీ గోప్యంగా కంప్యూటరీకరణకు చర్యలు

నవంబర్ 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): హైదరాబాద్,
రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను -మిగతా 2 లో



## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

అన్ని ఆస్తులను సమాజ ఆస్తులుగా గుర్తించలేం

సుప్రీం కోర్టు ధర్మాసనం చారిత్రక తీర్పు

న్యూఢిల్లీ,
ఏకపక్షంగా వ్యక్తుల ఆస్తులను స్వాధీనంచేసుకునే హక్కు ప్రభుత్వాలకు లేదని, ప్రైవేటు ఆస్తుల స్వాధీనం విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. ప్రైవేటు యాజమాన్యంలోని అన్ని ఆస్తులను ఉమ్మడి ప్రయోజనం కోసం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోవడానికి వీలులేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు 8:1 మెజారిటీతో సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చింది. అయితే కొన్ని -మిగతా 2 లో



## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

కేంద్రమంత్రి కిరణ్ రిజిజు వెల్లడి

న్యూఢిల్లీ,
పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నవంబర్ 25 నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 20 వరకు కొనసాగనున్నాయి. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వివరాలు -మిగతా 2 లో



## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

- ఏడునెలల్లో 600 మందికిఫుడ్ పాయిజనింగ్
- గురకుల పాఠశాలల్లో కనీస వసతులు మృగ్యం
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

నవంబర్ 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): హైదరాబాద్,
ఇప్పటి వరకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 36 మంది విద్యార్థుల మరణాలు అంటే చిన్న విషయం కాదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. దాదాపు 600 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారని.. అంతేకాకుండా పాములు, ఎలుకల కాట్లకు గురవుతున్నారన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల బాలికలను హరీష్‌రావు మంగళవారం పరామర్శించారు. కొమరం భీం జిల్లా -మిగతా 3 లో



## ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

- కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన
- ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,
మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. -మిగతా 2 లో

## సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ



- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- పవర్ ప్రాజెక్ట్ పేరుతో 400 ఎకరాల అటవీభూముల స్వాధీనం
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ భరోసా

నవంబర్ 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):నరసరావుపేట,
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ భూములకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మంగళవారం పల్నాడు జిల్లాలోని మాచవరం మండలం.. వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల్లోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను ఆయన పరిశీలించారు. -మిగతా 2 లో



## రాహుల్ మాట ప్రకారం కులగణన

- సామాజికన్యాయం రాహుల్ ఆశయం
- కులగణన సదస్సులో సిఎం రేవంత్ వ్యాఖ్య


నవంబర్ 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):హైదరాబాద్,
భారత్ జోడో యాత్ర ఎంతో మందిని కదిలించిందని కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. ఇందిరా గాంధీ -మిగతా 2లో

## తెలంగాణ కులగణన
# దేశానికే ఆదర్శం

- కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం
- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది
- కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా
- కులగణన పేరు చెబితేనే ప్రధాని మోడీ విమర్శలు
- హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు

హైదరాబాద్,నవంబర్ 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):
కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన -మిగతా 2 లో





# తెలంగాణ కులగణన దేశానికే ఆదర్శంగా

(మొదటి తరువాయి)

ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చు.. దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సిఉందన్నారు. కులగణనతో అభివృద్ధి , రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు.

## రాహుల్ మాట ప్రకారం కులగణన

(మొదటి తరువాయి)

'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాహుల్ సామాజిక న్యాయం పేరుతో ఇచ్చిన పిలుపుతో ముందుకు కదులుతున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళ్తున్నామని, కులగణన చేసి తెలంగాణ దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు-3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్- 2774 (8.8శాతం), ఓబీసీలు-17,921(57.11శాతం), ఎస్సీలు-4828 (15.3శాతం), ఎస్టీలు-2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు.

## ఏకపక్షంగా ఆస్తుల స్వాధీనం కుదరదు

(మొదటి తరువాయి)

కేసుల్లో మాత్రం మినహాయింపు ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను సమాజ వనరుగా పరిగణించొచ్చా అన్న కీలక కేసుపై కొద్దినెలల క్రితం ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏ ప్రైవేటు ఆస్తి సమాజ వనరు కాదు.. అన్ని ప్రైవేటు ఆస్తులూ సమాజ వనరులే.. ఈ రెండు పరస్పర భిన్నమైన విధానాలు. వీటిపై ప్రస్తుత ప్రైవేటీకరణ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సమకాలీన వ్యాఖ్యానం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. 1950లో భారతదేశాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు వ్యాఖ్యానం చేయకూడదు. అప్పుడు జాతీయాకరణ జరుగుతోంది. ఇప్పుడు పెట్టుబడుల ఉపసంహరణ జరుగుతోంది. ప్రైవేటు పెట్టుబడులు ఉన్నాయి. ఇది పరివర్తన. కాబట్టి న్యాయస్థానం వ్యాఖ్యానం కొత్తగా ఉండాలి. ప్రస్తుత భారత్‌కు అనుగుణంగా ఉండాలి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని ధర్మాసనం పేర్కొంది. తాజాగా ఈ వ్యాఖ్యలను పునరుద్ఘాటిస్తూ దీనిపై తీర్పు వెలువరించింది. అలాగే కోల్‌కతాలో పార్కు నిర్మాణం కోసమంటూ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఓ వ్యక్తి ఆస్తిని స్వాధీనం చేసుకున్న కేసులోనూ సుప్రీం తీర్పునిస్తూ.. చట్టప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ నష్టపరిహారం చెల్లించినా సరైన పద్ధతులు మాత్రం పాటించలేదు. వ్యక్తుల ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించినప్పటికీ రాజ్యాంగం తగిన రక్షణ కల్పించింది. నిర్బంధ స్వాధీనాలు, హడావుడి నిర్ణయాలు, న్యాయబద్ధంగాలేని పరిహారాల కారణంగా పౌరులు నష్టపోవడానికి చట్టం అనుమతించబోదని ధర్మాసనం తెలిపింది. ఆస్తి స్వాధీనం విషయాన్ని ముందుగా తెలియజేయడం, తగినంత సమయం ఇవ్వడం, అభ్యంతరాలు స్వీకరించడం, వాటిని పరిష్కరించడం, పునరావాసం కల్పించడం, ప్రజాప్రయోజనం కోసమేనని వివరించడం వంటివన్నీ ప్రభుత్వాలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది.

# సమగ్ర కుటుంబ సర్వే కు సర్వం సిద్ధం

(మొదటి తరువాయి)

నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు. ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయంసహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.సర్వే సమయంలో గణకులు కుటుంబాల నుంచి స్పష్టమైన సమాచారాన్ని తీసుకోవాలి. ప్రతి ఇంట్లో నివసించే కుటుంబసభ్యుల సంఖ్య తీసుకోవాలి. సర్వే ఫారంలో ఇంటి నంబరు, యజమాని పేరు వంటి వివరాలు నమోదు చేయాలి. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించాలి. సర్వే చేసిన తర్వాత ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేయాలి. ఈ పక్రియ చాలా కీలకం. డేటాఎంట్రీ సమర్థంగా నిర్వహిస్తేనే విశ్లేషణ కచ్చితత్వం సాధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతిరోజూ గణకులు తీసుకువచ్చిన వివరాల్ని నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు.

## వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

ఒడ్డి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి కోసం కీలక ప్రకటన చేశారు. విజన్-2025 పేరుతో మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ ప్రణాళికలో భాగంగా, వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం పనులు యుద్ధ ప్రాతిపదికన త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఇటీవల వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి, నగర అభివృద్ధిపై చాలా కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రకటించారు. వరంగల్‌ను తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయాలని మా లక్ష్యం. మన నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటాం, అని మంత్రి చెప్పారు. మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం, నగర అభివృద్ధికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని, మొదటి ప్రాధాన్యతగా విమానాశ్రయ నిర్మాణానికి శ్రీకారం చుడతామని ప్రకటించారు. ఈ ప్రకటనతో వరంగల్ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. వరంగల్ ప్రజలకు మంత్రి కొండా సురేఖ తీపి కబురు అందించారు. వరంగల్ ప్రజల చిరకాలవాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టు కల సాకారం కానుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రయాణికుల సర్వీసులతో పాటు కార్గో సర్వీసులు అందించే దిశగా ఎయిర్ పోర్ట్ ను అభివృద్ధి చేసే దిశగా సీఎంతో చర్చిస్తానన్నారు మంత్రి సురేఖ. అత్యుత్తమ నగరంగా వరంగల్‌ను అభివృద్ధి చేస్తామని మంత్రి పునరుద్ఘా టించారు. జిడబ్ల్యుఎంసి మాస్టర్ ఎ÷-లాన్ అమలుకు ప్రత్యేక అధికారి నియమించాలని ఎంఎయుడి ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.

## సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ

(మొదటి తరువాయి)

అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ హయాంలో ఈ సరస్వతి పవర్ ప్రాజెక్ట్ తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూములుంటే.. వాటిని రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. 2009లో ఈ భూములను 30 ఏళ్లకు లీజుకు తీసుకుని.. మళ్లీ వాటిని 50 ఏళ్లకు పెంచారని చెప్పారు. తాము పరిశ్రమ ఏర్పాటు చేసి.. అందులో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. ఈ భూములు విక్రయించేలా నాటి పెద్దలు నమ్మబలికారన్నారు. ఇష్టం లేకున్నా.. ఈ భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకు వచ్చారని వివరించారు. అందుకోసం ప్రజలు, రైతులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చారన్నారు. క్రమంలో పెట్రోల్ బాంబులు వేసి వారిని భయపెట్టారని గుర్తు చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వేధించి వేధించి చంపేశారన్నారు. ఫర్నిచర్‌పై కోడెలను వేధించిన వ్యక్తి.. ఎ÷-లాంట్ పేరుతో భూములు లాక్కున్నారంటూ వైఎస్ జగన్‌పై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఎస్సీ కుటుంబాలకు చెందిన 24 ఎకరాల భూమిని భయపెట్టి మరీ తీసుకున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు.

### కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

(మొదటి తరువాయి)

వాంకిడి మండల గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్‌తో 60 మంది బాలికలు అస్వస్థతకు గురవగా.. వారిలో ముగ్గురు విద్యార్థినిల పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న విద్యార్థినిల్లో ఒకరు వెంటిలేటర్‌పై చావుబతుకుల మధ్య కొట్టమిట్టాడుతున్నారని అన్నారు. ధైర్యంగా ఉండాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు చెప్పానన్నారు. గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు దిగజారిపోయాయని మండిపడ్డారు. గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలన కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయన్నారు. ఇటీవలనే మెదక్ హవేలీ ఘన్ పూర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చిందన్నారు.

## ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

(మొదటి తరువాయి)

దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకోలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నేరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు.

# 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి తరువాయి)

వెల్లడించారు. ఈ సెషన్‌లో భాగంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. సంవిధాన్ సదన్ (పార్లమెంట్ పాత భవనం) సెంట్రల్ హాల్ ఇందుకు వేదికకానుంది. ప్రస్తుతం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలపై అన్ని పార్టీలు దృష్టి సారించాయి. నవంబర్ 23న ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ తర్వాతే ఈ సెషన్ ప్రారంభంకానుంది. ఈ సమావేశాల్లోనే కేంద్రం వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. గత సెషన్‌లోనే కేంద్రం ఈ బిల్లును తీసుకువచ్చింది. అయితే విపక్షాలు దీనిపై తీవ్ర నిరసన వ్యక్తంచేయడంతో కేంద్రం ఒక్క అడుగు వెనక్కివేసి..దానిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపింది.

# శునకాల ప్రవర్తనలో ఇంకా పరిశోధనలు జరగాలా?

-విశ్వాసానికి గుర్తు వీధి(గ్రామ )సింహాలు

-కొంపలను కొల్లగొడుతున్న కోతుల సమూహం

-జంతు ప్రేమికులు వాటికి ప్రాథమిక అవసరాలు కల్పించాలి





**నీలగిరి ఎక్స్‌ప్రెస్ న్యూస్ వనపర్తి నవంబర్ 05**

( పెంపుడు జంతువులపై స్పెషల్ స్టోరీ)

పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో వీధి కుక్కలు, మరియు కోతులు వీధి వీధిలో విచ్చలవిడిగా కనబడుతుంటాయి మరీ వనపర్తి జిల్లా ముఖ్యంగా వెంగళరావు నగర్ లో ఈ మధ్యకాలంలో వాటి సంఖ్య గణనీయంగా పెరిగింది ఆర్టీసీ కాలనీ వెంగళరావు కాలనీ నంది హిల్స్ పలు ప్రాంతాల్లో నిత్యము ఇవి వీధిలో తిరుగుతున్న చిన్నారులపై అప్పుడప్పుడు దాడి చేస్తున్న ఘటనలు తరచుగా జరుగుతున్నాయి, కోతులు నేరుగా కొంపల్లోకి( ఇల్లు) హుండీలో మొక్కలను, బట్టలను, డాబాలపైన ఉంచిన వస్తువులను డిష్ కనెక్షన్లను ఎలక్ట్రికల్ కనెక్షన్లను నిత్యం పాడుచేస్తున్నాయని గృహిణి లు చెబుతున్నారు. పూర్వకాలంలో కోతులు దేవాలయ దగ్గర మాత్రమే కనబడేది, కుక్కలు విశ్వాసానికి గుర్తుగా చెప్పుకునేవారు కానీ నేడు కుక్కలు అలాంటి లక్షణాలు కనబడట్లేదు. అప్పట్లో కుక్కలు కేవలం వేసవికాలంలో మాత్రమే కొన్ని ఎర్రి కుక్కలుగా చాలా తరచూ గా మనుషుల పైన చిన్నారుల పైన దాడిచేసేటివి, కానీ నేడు బాటసారులకు అడ్డంగా మనుషులను లెక్కచేయకుండా వీధుల్లో కొన్ని సమూహాలుగా తిరుగుతూ చిన్నపిల్లల చేతుల్లో ఉన్న వస్తువులను లాక్కొని వెళ్లి వారిని అప్పుడప్పుడు గాయపరుస్తూ, మనుషులపై దాడి చేస్తుంటాయి ద్విచక్ర వాహనాలకు, అడ్డంగా వచ్చి ప్రమాదాలకు గురిచేస్తున్నాయి ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ఇళ్ళ ముందు ఆడుకునే పసిపిల్లను గాయపరచడం కొన్ని సందర్భాల్లో ప్రాణాలు తీయడం జరుగుతుంది జీవించు జీవించనివు అని అనే జీవశాస్త్ర సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుని భూమ్మీద ప్రతి జీవరాశి ఉండాలి కానీ ఒక జాతి జీవులు మరొక జాతికి హానికరంగా మారకూడదు. ఇటీవల కాలంలో కుక్కల పైన వాటి యొక్క ప్రవర్తన పైన పరిశీలనలు ప్రయోగాలు జరిగాయి అవి తీసుకుంటున్న ఆహారం మానవులు వాటిపైన చూపుత్తున్న నిర్లక్ష్యం వాటిని పెంపుడు జంతువులుగా కొన్నాళ్లు పోషించి వాటిని మధ్యలో నిర్లక్ష్యం చేసి వీధుల్లోకి వదిలేయడం వల్ల కూడా వాటి ప్రవర్తనలో ఇలాంటి మార్పులు వచ్చినట్లు పలువురు నిపుణులు వారిఅభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు కావున జంతు ప్రేమికులు వారు పోషించే ఈ జంతువులైన వాటికి ప్రాథమిక అవసరాలను కచ్చితంగా పొందుపర్చాలి ముఖ్యంగా పలువు కుక్కలను తమ ఇళ్లల్లో పెంచుకుంటా రు కానీ వాటి యొక్క మలమూత్ర విసర్జన వీధుల వెంబడి బహిర్గత ప్రాంతాల్లో ఆట స్థలాల్లో చేపిస్తుంటారు ఇది చట్ట పరంగానేరం. కొందరు రైతులు సైతం గేదెలను గోవులను పాలిచ్చే మిగతా జంతువులను తమ ఇళ్ల వద్ద పెంచుకుంటున్నారు వాటికి ఆహారం ఆరోగ్యాన్ని ఇస్తున్నప్పటికీ వాటికి సరైన షెల్టర్ కల్పించడంలో విఫలం అవుతున్నారు అలా చేయడం వాటిని ఒక రకంగాహింసించినట్లుగా భావించవచ్చు.కోతుల విషయానికొస్తేఅడవులు తగ్గి, వాటికి కావాల్సిన ఆహార పదార్థాలు అయినా ఫలాలనిచ్చే వృక్షసంపద అడవుల్లో లేకపోవడం వలన అవి గ్రామాలలోకి పట్టణాలలోకి ప్రవేశిస్తున్నాయని అడవులలో వాటికి ఆహారాన్ని ఇచ్చే వృక్షాలు పెంచాలని నిపుణుల అభిప్రాయపడుతున్నారు. కావున జంతు ప్రేమికులు ఏవైనా పెంపుడు జంతువులను జంతువులను పోషిస్తున్నప్పుడు వాటికి సరైన పోషకాహారం వాటి కావాల్సిన ప్రాథమిక అవసరాలు, వాటికి సంబంధించిన షెల్టర్ ఏర్పాటు చేసుకుని పోషిస్తే బాగుందని పర్యావరణ ప్రేమికులు, సామాజికవేత్తలు ప్రభుత్వాలకు సూచిస్తున్నారు ప్రభుత్వం ఇలాంటి వాటిని పిచ్చి వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

## పెండింగ్ డిఏలు పెండింగ్ బిల్లులు పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

-తపస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి



**వనపర్తి నవంబర్ 05 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం వనపర్తి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలనివారన్నారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని పిఆర్సిని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి కేశవులు కృష్ణ అరవింద్ రెడ్డి రాఘవేంద్ర చారి భాస్కర్ ఈశ్వర్ రవికుమార్ శివకుమార్ మరియు తపస్ జిల్లా బాధ్యులు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## నేటి నుండి ఎన్యుమరేటర్ బ్లాక్ ల వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలి

-అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం.



**వనపర్తి నవంబర్ 5 (నీలగిరి ఎక్స ప్రెస్):**

నవంబర్ 6 నుండి ఎన్యుమరెటర్ బ్లాక్ వారీగా కుటుంబాల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.సాయంత్రం వరకు ప్రతి ఎన్యుమరేటర్ కు ఉత్తర్వు కాపీ అందాలని, ఇంకా ఎవరైనా శిక్షణ పొందని ఎన్యుమరెటర్లు ఉంటే తక్షణమే శిక్షణ ఇవ్వాలని జిల్లా ప్రణాళిక అధికారిని ఆదేశించారు. నవంబర్ 9 నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభం కానున్నందున నవంబర్ 6 నుండి 8 వ తేది లోపు బ్లాక్ లలో కుటుంబాల జాబితా సిద్ధం చేసి ప్రతి ఇంటి పై సమాచార స్టిక్కర్ ను అతికించాలని సూచించారు.ప్రతి ఎన్యుమరేటర్ కు వారు సర్వే చేయాల్సిన ఎన్యుమరేటర్ బ్లాక్ పరిధిని చూపించాల్సిన బాధ్యత గ్రామీణ ప్రాంతంలో అయితే పంచాయతీ సెక్రెటరీ, మున్సిపాలిటీలలో అయితే వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్ లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. సర్వేకు అవసరమైన మెటీరియల్ వెంటనే అందరూ ఎన్యుమరెటర్లకు అందజేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, సిపిఓ భూపాల్ రెడ్డి, ఏవో కలెక్టరేట్ భాను ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, తహసిల్దార్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**యాచారం నవంబర్ 05 ( నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

యాచారం మండల కేంద్రంలో హైదరాబాద్ నాగార్జున సాగర్ హైవేపై డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద కారు ఆటో ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో క్షతగాత్రులైన నంది వనపర్తి గ్రామస్తులను మాల్ లోని పీపుల్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని కాంగ్రెస్ నాయకులు యాచారం మండల మాజీ ఎంపీపీ శ్రీ రాచర్ల వెంకటేశ్వర్లు , మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి గ, ఇతర స్థానిక నాయకులతో కలసి పరామర్శించారు..వారి ఆరోగ్య స్థితిగతులను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల కు సూచించారు.

## ఇబ్రహీంపట్నం అభివృద్ధికి కృషి

-ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.




**ఇబ్రహీంపట్నం,నవంబర్ 05 నీలగిరి (ఎక్స్‌ప్రెస్ ):**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్పరస్ కప్పరి స్రవంతి చందు తో కలసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. పట్నంలో నెలకొన్న ప్రధాన సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మృతదేహం లభ్యం

**కడ్తాల్ నవంబర్ 5, కడ్తాల్ మండలం**



గుర్తుతెలియని మహిళ మృతదేహం

కర్కాల్ పహాడ్ గ్రామ సమీపంలోనీ భారత్ పెట్రోల్ బంక్ వద్ద గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కడ్తాల్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు మృతి చెందిన మహిళా 35, నుంచి 45, సంవత్సరాలు, ఆరెంజ్ కలర్ బ్లౌజ్, గ్రీన్ కలర్ చీర, ముఖం గుర్తు పట్టనంత ఉంది గుర్తు తెలియని వ్యక్తులు రెండు రోజుల క్రితం మహిళా శవాన్ని ఇక్కడ పడేసినట్టు వారు అనుమానిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తునట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు.

## ఘనంగా నాగుల చవితి వేడుకలు



**ఆమనగల్లు, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఆమనగల్లు మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో కార్తీక మాసం నాగుల చవితి పర్వదినం పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎ.నాగభూషణం స్వామి, శరత్ చంద్ర స్వామి ఆధ్వర్యంలో నాగ దేవతలకు ప్రత్యేక అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి, ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ఆశీస్సులు పొందారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత



పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేస్తున్న జరావత్ లాలు నాయక్

**కడ్తాల్ నవంబర్ 5, :**

కడ్తాల్ మండల కేంద్రంలో ఉన్నా కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలకు పద్దెనిమిది వేల రూపాయలతో సౌండ్ సిస్టం ఆ పాఠశాల ఎస్ఓ అనిత, ఉపాధ్యాయ బృందానికి మంగళవారం రంగారెడ్డి జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి సభ్యులు జరావత్ లాలూ నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా లాలూ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆట, పాటలు, సాంస్కృతిక రంగాల్లో రాణించాలని వారు అన్నారు. పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేసిన లాలు నాయక్ గారికి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.


## ఘనంగా కోహ్లీ జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

టీమిండియా కెప్టెన్, పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ 36వ జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కోహ్లీ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి పంచుకున్నారు. తమ అభిమాన క్రికెటర్ విరాట్ కోహ్లీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో కలీం, ప్రవీణ్, అరుణ్, రంజిత్, మహేష్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేకు సర్వం సిద్ధం



**వెల్దండ, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**

వెల్దండ మండల కేంద్రంలో కుల గణనపై సమగ్ర సర్వే నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో సర్వేపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.సమగ్ర సర్వేకు ఎవరెవరిని విధులకు పంపాలో, ఎలా సర్వే చేయాలో ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి వివరించారు. సర్వేలో 10 సూపర్వైజర్లు, 98 ఎన్యుమరేటర్లు పాల్గొంటారని తెలిపారు.

## నేటి నుండి కులగణన ప్రారంభం

**-ఎంపీడీవో కుసుమ మాధురి**

**ఆమనగల్, నవంబర్ 5:**
ఆమనగల్ మండలంలో కుల గణన సర్వే కార్యక్రమాన్ని నేడు ఉదయం 10 గంటలకు ప్రారంభించనున్నట్లు ఆమనగల్లు ఎంపీడీవో కుసుమ మాధురి ఒక ప్రకటనలో వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి ఆదిలక్ష్మి హాజరుకానున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, గ్రామానికి సంబంధించిన వివోఏలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు లాంటివారు కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. 8 హౌస్ లిస్టింగ్ మరియు కుటుంబ సర్వేకు సంబంధించిన వివరాలను గ్రామస్థులకు తెలియజేసేలా పంచాయతీ కార్యదర్శులు దండోరా వేయనున్నట్టు తెలిపారు.సర్వే సమయంలో గ్రామ ప్రజలు ఎనుమరేటర్లకు సహకరించాలని, ఇంటింటికి వెళ్లి సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఎస్జీటీలు ఉదయం స్కూల్ డ్యూటీ పూర్తి చేసి మధ్యాహ్నం సర్వేలో పాల్గొంటారు. మొదటిరోజు సర్వే 30% మేర పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దారు, ఎంఈవో తదితరులు పాల్గొననున్నారు.

## బేగంపేట్ ఎయిర్ పోర్ట్ లో భారీ ర్యాలీ.

**-పాల్గొన్న మాజీ మంత్రి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.**






**బేగంపేట్ నవంబర్ 5, (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ వస్తున్న సందర్భంగా బేగంపేట ఎయిర్పోర్ట్ వద్ద పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఇదిలా ఉండగా కులగనన మరియు మేధావుల సదస్సులో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ హైదరాబాదుకు రానున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి దానం నాగేందర్ హాజరయ్యారు. ఇదిలా ఉండగా 6వ తేదీ బుధవారం నుంచి తెలంగాణలో సెన్సస్ లెక్కల కోసం కులగణన కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న విషయం తెలిసిందే.

## సీసీఎల్ ఏ అసిస్టెంట్ సెక్రటరీగా వి.లచ్చిరెడ్డి.

**-ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.**



**హైదరాబాద్, నవంబర్ 5(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఏ) అసిస్టెంట్ సెక్రటరీగా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మరియు తెలంగాణ డిప్యూటీ కలెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.లచ్చిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం నియామకపు ఉత్తర్వులను జారీ చేసింది. ఇదిలా ఉండగా డిప్యూటీ కలెక్టర్ వి.లచ్చిరెడ్డి ఇప్పటివరకు సిసిఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్ గా విధులు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా సిసిఎల్ఏ అసిస్టెంట్ సెక్రటరీగా వి.లచ్చిరెడ్డి నియమితులవడం పట్ల పలువురు ఉద్యోగ సంఘ నేతలు హర్షం వెలిబుచ్చారు. సిసిఎల్ ఏ ప్రాజెక్టు డైరెక్టర్ గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో ఎందరో ఉద్యోగులకు ఆపన్న హస్తం అందించిన, సీసీఎల్ఏ అసిస్టెంట్ సెక్రటరీగా నియమితులయిన వీ.లచ్చిరెడ్డి ఉద్యోగులకు ప్రభుత్వానికి సంధానకర్తగా వ్యవహరించనున్నారని ఉద్యోగ సంఘాల నేతలు జోష్యం చెప్పారు.

## జడ్చర్ల పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయిలో 6వ స్థానం




**జడ్చర్ల, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన 459 మొబైల్ ఫోన్లు కనుగొని సంబంధిత వ్యక్తులకు అందించినందున జడ్చర్ల పోలీస్ స్టేషన్ రాష్ట్ర స్థాయిలో 6వ స్థానం పొందింది. ఈ సందర్భంలో, జడ్చర్ల ఇన్స్పెక్టర్ ఆది రెడ్డిని డీజీపీ కార్యాలయానికి పిలిచి, రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసించారు.జిల్లా ఎస్పీ శ్రీమతి డి జానకి ఐపీఎస్ కూడా ఇన్స్పెక్టర్ ఆది రెడ్డిని ప్రశంసించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్ ఫోన్లు కనుగొని వాటిని సంబంధిత వ్యక్తులకు అప్పగించడం ద్వారా ప్రజలకు మంచి సేవ అందించడం చాలా ముఖ్యమని ఎస్పీ

# సభ్యత్వంలో అరుదైన రికార్డ్ సృష్టించాం

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురాం**



**వనపర్తి నవంబర్ 5 (నీలగిరి ఎక్స ప్రెస్):**
మంగళవారం వనపర్తి టౌన్ లో పదివేల సభ్యత్వాలు చేసి అరుదైన రికార్డ్ సృష్టించామని వనపర్తి టౌన్ బిజెపి అధ్యక్షుడు బచ్చు రమ్మన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని సభ్యత్వాలు చేయడం జరిగింది భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రధానిగా ఉంటేనే దేశవ్యాప్తంగా ప్రజలు సంతోషంగా ఉంటారని వారికి కావలసిన పథకాలను ఇంటి దగ్గరికి కేంద్ర ప్రభుత్వ ఆన్లైన్ సభ్యత్వం ద్వారా తీసుకువచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం గత ఆరు రోజుల నుండి వనపర్తిలో మర్రికుంట ఆంజనేయ స్వామి దగ్గర ప్రారంభమై గాంధీ చౌక్ వరకు ప్రతి షాపు దగ్గర ప్రతి హెూటల్ దగ్గర ప్రతి బట్టల షాపులో ప్రతి షాపు దగ్గర పెద్ద ఎత్తున చేసుకోవడం జరిగింది కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించడం జరిగింది ఆయుష్మాన్ భారత్ 10 లక్షల వరకు ప్రతి హాస్పిటల్ లో ఉంటుందని తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ వారి బ్యాంకు దగ్గరికి అకౌంట్లో ముద్ర లోన్ కొరకు అప్లై చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది నరేంద్ర మోడీ చెప్పిన మాట కచ్చితంగా ఉంటుందని తెలియజేయడం అని చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరెడ్డి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం మాజీ కౌన్సిలర్ బిజెపి అలివేలమ్మ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి కుమారస్వామి ఓబిసి పట్టణ అధ్యక్షుడు కృష్ణ గౌడ్ బిజెపి ప్రధాన కార్యదర్శి రాజేంద్ర సాగర్ నవీన్ చారి సోషల్ మీడియా ఇన్చార్జ్ విజయసాగర్ శివ పాల్గొనడం జరిగింది.

# కొనసాగుతున్న ఏఈఓ ల నిరసన జ్వాలలు






**-ఏఈఓ లపై కక్షా! ?... సాగు వృద్ధికి పరీక్షా ! ?**

**-గత 45 రోజులుగా కొనసాగుతున్న ఏఈఓ ల నిరసనలు**

**-రాష్ట్ర వ్యాప్తంగా 58 మంది పై సస్పెన్షన్ వేటు**

**-చర్చల పేరిట ఏఈఓ ల సస్పెన్షన్ ఎత్తివేత పై తాత్సారం చేస్తున్న ఉన్నతాధికారులు**

**-భద్రతా కారణాల దృష్ట్యా సర్వేకు దూరం ఉంటున్నామని మహిళా అధికారుల వెల్లడి**

**-డిజిటల్ పంట సర్వే నుండి మహిళా ఉద్యోగులను మినహాయించాలని ఉన్నతాధికారులకు వేడుకోలు**



**హైదరాబాద్ 5, నవంబర్ (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే పథకము కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్య చిచ్చు రగులుతూనే ఉంది. ఎక్కడో గ్రామాలకు దూరంగా అడవులకు దగ్గరగా జనసంచారం లేని ప్రదేశాలలో ఉండే పంట భూములలో మహిళా ఉద్యోగులు ఎటువంటి తోడు లేకుండా ఒంటరిగా తిరుగుతూ ప్రతి గుంట భూమిలో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించడంపై ఆ శాఖ ఉన్నతాధికారి పై రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు మండిపడుతున్నారు. వ్యవసాయ శాఖలో 60% కంటే ఎక్కువగా మహిళా ఏఈఓ లు ఉన్నారని, పంట సర్వేలో భాగంగా తమకు జరగరానిది ఏదైనా జరిగితే తమ కుటుంబాలకు ఉన్నతాధికారులు ఏ విధమైన భరోసా కల్పిస్తారని మహిళా ఉద్యోగులు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ సదరు ఉన్నతాధికారి నుండి ఎటువంటి హామీ రాకపోవడంతో గత 45 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఏఈఓ లు శాంతియుత నిరసనలు తెలియజేస్తున్నారు. క్షేత్రస్థాయిలో తమకు ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్నప్పటికీ సమస్యలను పరిష్కరించకపోగా 58 మంది అధికారులపై సస్పెన్షన్ విధించడాన్ని నిరసిస్తూ ఉన్నతాధికారుల ఈ చర్యను "ఏఈఓ ల పై కక్ష నా ..? లేక రాష్ట్రం లో వ్యవసాయ రంగ వృద్ధి కి పరీక్షా?" అని ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. మహిళా ఉద్యోగుల భద్రత పట్ల వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరి పై రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మహిళా ఏఈఓ లు మంగళవారం రోజున రైతు నేస్తం కార్యక్రమంలో నేల పై కూర్చొని నిరసనలు తెలుపగా పురుష అధికారులు సైతం వారికి మద్దతుగా నేల పై కూర్చొని నిరసనలు తెలియజేశారు. మహిళా అధికారులు భారీ నిర్జన ప్రదేశాలలో ఒంటరిగా తిరగడం వల్ల తమ మాన ప్రాణాలకు సంభవించే ప్రమాదాల దృష్ట్యా మరియు తమ వ్యక్తిగత భద్రత దృష్ట్యా మాత్రమే తాము డిజిటల్ పంట సర్వే చేపట్టడానికి జంకు తున్నామనీ తెలిపారు. గత ఏడు సంవత్సరాల కాలంలో క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలను చిత్తశుద్ధితో అమలుపరిచిన తమ సమస్యలను ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా ఈ సందర్భంగా తెలిపారు. గతంలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగిని కంట్లో కారం కొట్టి గుర్తుతెలియని వ్యక్తి బంగారు నగలు దోచుకు వెళ్లిన సంఘటనను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రైతు వేదికలలో మహిళా ఉద్యోగుల కాలకృత్యాలకు సంబంధించి సరైన ఏర్పాట్లు చేయకపోవడం పై మహిళా ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గారు మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి సుముఖంగా ఉన్నారని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రం లో మహిళా ఉద్యోగుల భద్రత విషయంలో తీసుకుంటున్న కట్టుదిట్టమైన చర్యలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నట్లు ఈ సందర్భంగా మహిళా ఏఈఓ లు ప్రకటించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించడం తో పాటుగా మహిళా ఏఈఓ ల భద్రత విషయంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మహిళా ఏఈఓ లు కోరారు. డిజిటల్ పంట సర్వే చేయడం లేదనే కోపంతో రైతుభీమాను సాకుగా చూపి ఆ కారణంగా సస్పెన్షన్ వేధించిన 58 మంది అధికారులపై ఉన్న సస్పెన్షన్ను భవిష్యత్తుగా ఎత్తివేయాలని ఈ సందర్భంగా ఏఈవోలు డిమాండ్ చేశారు. రాజ్ కుమార్ బాదావత్, చైర్మన్, తెలంగాణ ఏఈఓ ల ఆడ్ హాక్ సంఘం.డిజిటల్ పంట సర్వే చేయడానికి మేము వ్యతిరేకం కాదు. కాకపోతే ఈ సర్వే చేపట్టడానికి అధిక మొత్తంలో సిబ్బంది అవసరమౌతారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను మా శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ మా సమస్యలను పరిష్కరించకపోగా ఉద్దేశ్యపూర్వకంగా 58 మంది ఏఈఓ లను సస్పెండ్ చేశారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేయకుండా బేషరతుగా ఏఈఓ ల సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేయాలి. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తే సర్వే చేయడానికి సిద్ధంగా ఉన్నాము. డిజిటల్ సర్వే నుండి మహిళ ఏఈఓ లను మినహాయించాలని కోరుతున్నాము.

# మైసిగండి మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు



**కడ్తాల్ నవంబర్ 5,:**
కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవాలయంలో మంగళవారం రంగా రెడ్డి జిల్లా దేవాదాయశాఖ సహాయ కమిషనర్ టి. శేఖర్, ఆలయ ఫౌండర్ ట్రస్టు చైర్మన్ సిరోలి వంతునాయ క్, ఈఓ స్నేహలత ఆధ్వ ర్యంలో 60, రోజుల హుండీ లెక్కింపులో భాగంగా రూ. 894822ఎనిమిది లక్షల తొంబై నాలుగు వేల ఎనిమిది వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఉప అర్చకులు మాదారం యాదగిరి, ఆర్పి భాస్కర్, వి. అరుణ్, సిబ్బంది పి. కృష్ణ, బి. చంద్రయ్య, జి .రాములు, బి .శ్రీనివాస్, వి .ఆనంద్, జే .సంతోష్ కుమార్, కెనరా బ్యాంక్ సిబ్బంది, పోలీస్ అధికారులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారుఎం.బొడియా నాయక్. జి.క్రిష్ణ,బి. చంద్రయ్య, జి. రాములు, జి. దేవేందర్, జి. రమాదేవి, ఎస్. శ్రీనివాసులు, ఎం. మహేష్, ఎ. పత్యనాయక్, కె. హర్షవర్ధన్, ఎస్. కృష్ణయ్య, బిబి చారి, డిష్ శ్రీను, ఆలయ సిబ్బంది మరియు కెనరా బ్యాంక్ సిబ్బంది లక్ష్మినా రాయణ, పోలీస్ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ లో ఉద్యమ కళాకారుల సదస్సు

**-సదస్సులో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమకారుల ఫోరం నాయకులు**



**నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): భువనగిరి నియోజకవర్గం**
ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉద్యమ కళాకారుల సదస్సును ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు వరంగల్ సదస్సుకు హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యమకారుల ఫోరం నాయకులు, ఉద్యమ కళాకారుల డిమాండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని సదస్సు నిర్వహించినట్లు వారు తెలిపారు వారి యొక్క డిమాండ్లు 250 గజాల ఇంటి స్థలం 25 వేల పింఛన్ గుర్తింపు కార్డులతో పాటు సంస్కృతిక సారధిలో కళాకారులకు 1000ఉద్యోగాలు కళాకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చి ఉద్యమ కళాకారుల ఆకాంక్షను మరియు గత ప్రభుత్వంలో కన్న కలలను సాకారం కాకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ఉద్యమ కళాకారులు ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా సదస్సులో వారు గుర్తు చేశారు ముఖ్యమంత్రి వెంటనే ఇచ్చిన హామీలను మంజూరు చేయించి ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య ఉమ్మడి జిల్లా మహిళా ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ యాదాద్రి భువనగిరి మండలఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ ,జిల్లా ఉద్యమ కళాకారుల సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శి కదిరిని స్వామి జిల్లా ఉద్యమ కళాకారుల కన్వీనర్ సురుపంగా గణేష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి





**-రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**
**-తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి**
**-ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి**



**నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ప్రతినిధి/వర్ధన్నపేట:**
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం విక్రయించాలని,దళారులను నమ్మి మోసపోవద్దని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్మెంట్ కమిషనర్ టీ. వినయ్ క్రిష్ణారెడ్డి ఐఏఎస్ అన్నారు. మంగళవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. తూకం విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేయవలసిన త్రాగు నీరు, టాయిలెట్లు మరియు ఇతర సదుపాయాలపై మరియు రైతుల నుండి ధాన్యం కొనుగోలు, ధాన్యం డబ్బుల చెల్లింపులు మొదలైన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. దొడ్డు రకం, సన్నరకం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సరైన తేమ శాతం (17శాతం కన్నా తక్కువ) తో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కు సంబంధించి జిల్లా అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమములో డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిసిఎస్ఓ కిష్టయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకెపి నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# డెడికేటెడ్ కమీషన్ స్వాగతిద్దాం

**-రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం**
**-ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**




**నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణలోని బి.సి సంఘాలు చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం డెడికేటెడ్ కమీషన్ ను నియమించి సమగ్ర కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆల్ ఇండియా ఒబిసి జాక్,తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య లు కృతజ్ఞతలు తెలిపారు. హన్మకొండ జిల్లా కేంద్రం బాలసముద్రం సిపిఐ కార్యాలయంలో జరిగిన బి.సి సంఘాల సమావేశంలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్,వైస్ చైర్మన్ పటేల్ వనజ,తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య అధ్యక్షులు తాడిశెట్టి క్రాంతికుమార్ లు మాట్లాడుతూ డెడికేటెడ్ కమీషన్ ను స్వాగతిస్తూనే ఆ కమీషన్ పనితీరుపై బి.సి సమాజం అప్రమత్తంగా ఉండి సర్వే సక్రమంగా జరిగి,బి.సి స్థితిగతులు నమోదు అయ్యేటట్లు చూడాలని అన్నారు. వేల సంవత్సరాల అణచివేత, వందల సంవత్సరాల పోరాటం,ఎంతో మంది త్యాగాలు అయినా విముక్తి కానీ బి.సి సమాజానికి కొంత మేలు చేసే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుల జనగణన జరిపి తద్వారా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కొరకు జరిగే ప్రక్రియలో భాగంగా నియమించిన డెడికేటెడ్ కమీషన్ మేలు చేస్తుందని బి.సి సమాజం ఆశాబావంగా ఉందని వారన్నారు. తరతరాలుగా దోపిడీకి గురైన మెజార్టీ సమాజాన్ని గుర్తించాలని ఎన్నో పోరాటాలు జరిగిన ఫలితంగా గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా జోడో యాత్ర కొనసాగించిన సందర్భంగా సమగ్ర కుల జనగణన జరిపి ఎవరు ఎంత మందో వారికి అంత వాటా (ఇస్సేదారి) కల్పిస్తామని, అదే నిజమైన సామాజిక న్యాయమని ప్రకటించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కామారెడ్డి లో బి.సి డిక్లరేషన్ చేసారు. ఆ డిక్లరేషన్ లో కూడా తెలంగాణలో సమగ్ర కుల జనగణన చేస్తామని, స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు మరెన్నో అభివృద్ధి పథకాలు ప్రకటించినప్పటికి వాటి అమలులో నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా ఒబిసి జాక్, తెలంగాణ పూలే యువజన సంఘాల సమాఖ్య తరుపున కూడా ఎన్నో సమావేశాలు నిర్వహించి, నిరసన ధర్నాలు చేయడం జరిగిందని అన్నారు. బి.సి కమీషన్ నియమించిన్నప్పుడు ఆ కమీషన్ కు చట్టబద్ధత లేదని సుప్రీం కోర్టు సూచనల ప్రకారం డెడికేటెడ్ కమిటీ వేయాలని డిమాండ్ చేసామని, బి.సి కమీషన్ బహిరంగ విచారణ చేపట్టినప్పుడు బి.సి ప్రజలకున్న సమస్యలను సవివరంగా వివరించడం జరిగిందన్నారు. ఇలాంటి ఎన్నో పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కుల జనగణన ప్రక్రియ జరపడానికి డెడికేటెడ్ కమీషన్ నియమించిందని అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ప్రతి బి.సి రక్త బంధువులకు మద్దతుగా నిలిచిన బహుజన, ప్రగతిశీల శక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. బి.సి సంఘాలుగా డెడికేటెడ్ కమీషన్ ను స్వాగతిస్తూనే,ఆ కమీషన్ పని తీరును గమనించాల్సిన అవసరముందని,సమగ్ర కుల జనగణన అనంతరం ఆలస్యం లేకుండా స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని, కామారెడ్డి డిక్లరేషన్ లో మిగతా అంశాల అమలుపై కూడా పోరాటం చేయాల్సిన అవరముందని అన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు వేణుమాధవ్,టి జె ఎస్ జిల్లా అధ్యక్షులు,న్యాయవాది చిల్లా రాజేంద్రప్రసాద్,సగర సంఘం నాయకులు నలుబాల రవికుమార్, వివిధ సంఘాల నాయకులు నలుబోల అమరేందర్,పి వెంకటచారి,తాటికొండ సద్గుణ, కాసుల సరోజన,ఎర్రోజు అశ్విని, కర్రే చంద్ర శేఖర్, అనిశెట్టి సాయితేజ,మామిడి రాఖీ,మాధవి స్వప్నరాణి, స్వప్న,

## ధాన్యాం కొనుగోలు కేంద్రాని ఆకస్మిక తనిఖీ



**ఇబ్రహీంపట్నం నవంబర్ 05 నీలగిరి( ఏక్స్ ప్రెస్ ):**
ఇబ్రహీంపట్నం లోని ధాన్యం కొనుగోలు తీరును ఆకస్మికంగా తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ . కొనుగోలు తీరును స్వయంగా పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. టర్పాలిక్ , గన్ని బ్యాగులు సరిపడా లేకపోవడంతో నిర్వహకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యాం కేంద్రాలను సక్రమంగా పకడ్బందీగా నిర్వహించాలని ఆమె అధికారులకు సూచించారు.

## కల్వకుర్తి సమగ్ర సర్వే కోసం కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**-కాయితి విజయ్ కుమార్ రెడ్డి**



**కల్వకుర్తి, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఈ నెల 6న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సమగ్ర సర్వే కోసం కల్వకుర్తి పట్టణంలో అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయిలో సహకరించాలని, సర్వే ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమగ్ర సర్వే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పేద ప్రజలకు నేరుగా సంక్షేమ కార్యక్రమాలను అందించడమే లక్ష్యంగా ఉందని, కాంగ్రెస్ కార్యకర్తలు రక్షణ కవచంగా నిలవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా కులగణన, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ దీనిపై కట్టుబడి ఉందని కాయితి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో స్కాలర్షిప్ల కోసం ధర్నా



**కల్వకుర్తి, నవంబర్ 5 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణ పరిధిలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కల్వకుర్తి నగర్ శాఖ ఆధ్వర్యంలో స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ, గత ప్రభుత్వాల సమయంలో స్కాలర్షిప్‌లు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుత ప్రభుత్వానికి ఒక సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇప్పటికీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాకపోవడం ఆశ్చర్యకరమని విమర్శించారు . విద్యార్థుల స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేసి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు శివ శంకర్ గౌడ్, నాయకులు ప్రశాంత్, మోహన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ మహా సమ్మేళనం



**హైదరాబాద్, నవంబర్ 5(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా సమ్మేళనం నగరంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజ్ హాజరయ్యారు. అలాగే, వైజ్ఞానిక సదస్సు ఆత్మీయ అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఈశ్వరయ్య, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్, ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజ్ ని సన్మానిస్తూ కాంస్య అశోక స్థూపాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా మహారాజ్ మాట్లాడుతూ, ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు సమాజంలో ధర్మం, సామాజిక సమత్వం కోసం నిరంతరం పాటుపడాలని పిలుపునిచ్చారు.



# జోరు తగ్గని త్రిష


## –'థగ్ లైఫ్'లో బిజీబిజీ

త్రిష కథానాయికగా సినిమాల్లో అడుగుపెట్టి 20 ఏళ్లు పైనే అయింది. అయినా తన జోరు ఇప్పటికీ తగ్గలేదు. అందం, అభినయంతో ఇప్పటికీ తన క్రేజ్‌ను అలాగే మెయిన్‌టెన్ చేస్తోంది. ప్రస్తుతం మరో చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ కథానాయకుడిగా దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్' పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రమిది. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలో త్రిషతో ఓ పాట సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇన్‌స్టా వేదికగా చిత్రబృందం వెల్లడించింది. ఇందులో శింబు, జోజు జార్జ్, నాజర్, గౌతమ్ కార్తిక్, పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి కీలక పాత్రలు పోషిస్తున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలో సినీ ప్రియుల ముందుకు రానుంది. ఈ చిత్రంతోపాటు త్రిష చిరంజీవి హీరోగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. వశిష్ట దర్శకత్వంలో యువి. క్రియేషన్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిరిస్తోంది. సంక్రాంతికి విడుదల కావలసిన ఈ చిత్రం వాయిదా పడిన సంగతి తెలిసిందే.



# ఆ కామెంట్‌కు నొచ్చుకున్న సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకుంది. అనారోగ్య సమస్యల కారణంగా ఏడాదికాలంగా సినిమాలకు బ్రేక్ తీసుకున్న సామ్.. ప్రస్తుతం మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌లో బిజీ అవుతోంది. తాను నటించిన 'సిటాడెల్: హనీ బన్నీ' సిరీస్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఇందులో భాగంగా సోమవారం తన ఇన్‌స్టా వేదికగా ఆస్క్ మీ ఎనీ థింగ్ సెషన్ నిర్వహించింది. అభిమానులతో సరదాగా కాసేపు ముచ్చటించింది. అభిమానులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చింది. ఈ క్రమంలో ఓ నెటిజన్ సమంతను ఆసక్తికర ప్రశ్న వేశారు. కాస్త బరువు పెరగాలని విజ్ఞప్తి చేశారు. 'ప్లీజ్ మేడం, కాస్త బరువు పెరగండి' అంటూ నమస్కరిస్తున్న ఎమోజీతో కామెంట్ పెట్టారు. సదరు అభిమాని రిక్వెస్ట్‌పై సమంత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. 'మళ్ళీ బరువు గురించే ప్రశ్న. మయోసైటిస్ కారణంగా వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం నేను చాలా స్ట్రిక్ట్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డైట్‌లో ఉన్నాను. అందువల్లే నా బరువు ఇలా ఉంది. నా ఆరోగ్య పరిస్థితుల వల్ల నేను ఇలానే ఉండాలి. ఇతరులను జడ్జ్ చేయడం ఆపండి. మనం 2024లో ఉన్నాం. దయచేసిన అవతలి వాళ్లను కూడా బతకనివ్వండి' అంటూ గట్టిగా సమాధానం ఇచ్చింది. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట తెగ వైరల్ అవుతోంది.




# నాగచైతన్య, సాయి పల్లవి ఎమోషనల్ స్టిల్.. థియేటర్లలో తండేల్ సునామి వచ్చే తేదీ ఇదే..!

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం తండేల్ చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రంలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రాన్ని ముందుగా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారని తెలిసిందే. అయితే ఆ తర్వాత విడుదల వాయిదా పడినట్టు వార్తలు తెరపైకి వచ్చాయి.విడుదల తేదీపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఫైనల్‌గా అక్కినేని అభిమానులు ఊపిరిపీల్చుకునే సమయం వచ్చేసింది. తండేల్ ఫిబ్రవరి 7న గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రేమ తీరం నుండి భావోద్వేగాలతో నిండిన సముద్రానికి ప్రయాణించడానికి సిద్ధంగా ఉండండి.. అంటూ తీరపు అలల మధ్య సాయిపల్లవి, నాగచైతన్య ఎమోషనల్‌గా ఒకరికొకరు హగ్ చేసుకున్న స్టిల్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ రిలీజ్ అప్‌డేట్ పోస్టర్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య–చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఫహద్ ఫాసిల్ సినిమాపై కన్నేసిన రవితేజ..


## క్రేజీ టాక్‌లో నిజమెంత..?

మాలీవుడ్ నుంచి ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్‌లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుని.. పాన్ ఇండియా స్టార్ డమ్ కొట్టేసిన అతికొద్ది మంది యాక్టర్లలో ఫహద్ ఫాసిల్ ఒకడు. ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజ్ మామూలుగా ఉండదు. ఫహద్ ఫాసిల్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ఆవేశం.గ్యాంగ్ స్టర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కిన ఈ చిత్రం మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. ఇప్పుడీ సినిమా తెలుగులో కూడా రాబోతుందా..? తాజా కథనాలు అవుననే సంకేతాలిస్తున్నాయి. టాలీవుడ్ యాక్టర్ రవితేజ ఆవేశం తెలుగు రీమేక్ హక్కులను సొంతం చేసుకున్నట్టు ఓ వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తోంది. ఈ కథ రవితేజ మ్యానరిజానికి పర్‌ఫెక్ట్ సెట్ అవుతుంది. అయితే మరి రవితేజ హీరోగా నటిస్తాడా..? లేదంటే హోం బ్యానర్ ఆర్‌టీ టీమ్ వర్క్స్ బ్యానర్‌లో తెరకెక్కించి నిర్మాతగానే వ్యవహరిస్తాడా..? అనేది ఆసక్తికరంగా మారింది. ఈ వార్తలపై రాబోయే రోజుల్లో ఏదైనా క్లారిటీ వస్తుందేమో చూడాలి. ఫహద్ ఫాసిల్ నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్ డిసెంబర్ 5న



# ఎనిమిదేళ్ల బాలుడి చేతిలో మోసపోయా

## కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్



తాను ఎనిమిదేళ్ళ బాలుడి చేతిలో మోసపోయానని హీరోయిన్ నివేదా పేతురాజ్ వాపోయారు. తన చేతిలో ఉన్న కరెన్సీని బలవంతంగా లాక్కొని పారిపోయాడన్నారు. కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్ 'ఒరునాల్ కూత్తు', 'పొదువాగ ఎన్‌మనసు', 'టిక్ టిక్ టిక్' వంటి అనేక చిత్రాల్లో నటించిన ఆమె... ఇపుడు చెన్నై నగరంలోనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అడయార్ ప్రాంతంలో ఒక బాలుడు చేతిలో మోసపోయినట్టు ఆమె వెల్లడించారు. విషయంలోకి వస్తే.. 'అడయార్ సిగ్నెల్ వద్ద ఎనిమిదేళ్ళ బాలుడు డబ్బులు అడిగాడు. ఉచితంగా డబ్బులు ఇచ్చేందుకు నా మనసు అంగీకరించలేదు. దీంతో రూ. 50 విలువైన పుస్తకాన్ని కొనాలని చెప్పడంతో రూ. 100 నోటు తీయగా, ఆ బాలుడు రూ. 500 అడిగాడు. దీంతో పుస్తకాన్ని బాలుడికి తిరిగి ఇచ్చి, నేను ఇచ్చిన రూ.100 నోటు వెనక్కి తీసుకున్నాను. అయితే, ఆ పిల్లవాడు పుస్తకాన్ని కారులో పడేసి... చేతిలోని రూ.వంద నోటు లాక్కొని పారిపోయాడు' అని పేర్కొంది. ఇది చాలా సిగ్నల్స్ వద్ద జరుగుతున్న విషయమే. సోషల్ మీడియాలో కూడా ఇలాంటి ఘటనకు సంబంధించిన వీడియోనే ఒకటి వైరల్ అవుతుంటుంది. వాటర్ బాటిల్స్ అమ్మే అతను.. ఒక కారు దగ్గర నిలబడి మూత తీయడానికి ప్రయత్నించగా.. ఆ మూత రాకపోవడంతో, కారులోని యువతి ఆ బాటిల్ తీసుకుని మూత తీసి సదరు వ్యక్తికి ఇవ్వబోగా.. రూ. 20 ఇవ్వాలని అతను చెప్పడంతో చేసేది లేక ఆమె రూ. 20 చెల్లించుకుంటుంది. ఇలాంటి మోసాలు ప్రతి రోజూ చాలా అంటే చాలానే జరుగుతూ ఉంటాయి. ఇప్పుడు నివేదా పేతురాజ్ కూడా అలాంటి మోసానికే గురయింది.